# కండ్ల ముందే అభివృద్ధి

భువనగిరి గతంలో ఎలా ఉంది.. నేడు ఎలా మారింది

- బస్వాపూర్ రిజర్వాయర్‌తో తాగు, సాగునీటి కష్టాలకు చెక్
- బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్ష్యంలో బీఆర్‌ఎస్‌చేరిన 34వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కోళ్ల దుర్గాభవానీగంగాధర్, వార్డు నాయకులు

భువనగిరి అర్బన్, నవంబర్ 5: భువనగిరి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి కండ్ల ముందే కనబడుతుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పరిధి లోని ఓ పంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యాక్రమంలో కాంగ్రెస్‌కు చెందిన 34వ వార్డు కౌన్సిలర్ కోళ్ల దుర్గాభవానీగంగాధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు బింగి నరేశ్, చందుపట్ల మాజీ సర్పంచ్ చిన్న శ్రీనివాస్ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం మరింత అభివృద్ధి జరగాలంటే బీఆర్‌ఎస్‌తో సాధ్యపడుతుందన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్‌తో ఇంటింటికి తాగునీరు, రైతులకు సాగు నీరు అందజేస్తున్నట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గం 10 సంవత్సరాల క్రితం ఎలాగుందో, ఇప్పుడెలాగుందో ఈ ప్రాంత ప్రజలకు తెలుసునన్నారు. గతంలో పట్టణంలో ఒక వాహనం వస్తే మరో వాహనం వెళ్లేది కాదని, ట్రాఫిక్ జామ్‌తో ప్రమాదాలు జరిగేవన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో ప్రధాన రహదారి వెడల్పు, భువనగిరి పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఓపెన్ స్టేడియం, అధునాతన రైతుబజార్, గ్రంథాలయ భవనం, నిరాశ్రయుల భవనం నిర్మించినట్లు తెలిపారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. తనను మరోసారి ఆశీర్వదిస్తే ఈ ప్రాంతం అద్భుతంగా మారుతుందన్నారు. అదేవిధంగా పట్టణంలోని సింగన్నగూడెంకాలనీలో ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనితా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, జడ్పీటీసీ బీరు మల్లయ్య, బీఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, మాజీ పట్టణాధ్యక్షుడు గోమారి సుధాకర్ రెడ్డి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, నీల ఓంప్రకాశ్‌గౌడ్, నాయకులు ఎడ్ల వెంకట్‌రెడ్డి, రాజేశ్, సమ్మీ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పూర్వ విద్యార్థులు

## కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రజలకు నమ్మకం లేదు

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ వారంటీ లేని గ్యారెంటీలను హామీలపై ప్రజలకు నమ్మకం లేదని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని టై అండ్ డై అసోసియేషన్ భవనంలో పోచంపల్లి జడ్పీహెచ్‌ఎస్ 1992 – 93 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 70 మంది పూర్వ విద్యార్థులు, ప్రైవేట్ ఎలక్ట్రీషన్ యూనియన్‌కు చెందిన 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేస్తారని విమర్శించారు. విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ మాత్రమేనని, ఇచ్చిన హామీలను నేరవేర్చితీరుతారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిప్రోలు విజయలక్ష్మీశ్రీనివాస్, జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, జిల్లా నాయకుడు తడక రమేశ్, అంకం పాండు, చింతకింది కిరణ్, బీఆర్‌ఎస్ మండల, పట్టణాధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, ప్రధాన కార్యదర్శులు చిలువేరు బాలనరసింహ, గునిగంటి మల్లేశ్‌గౌడ్, సీత శ్రవణ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయకుమార్, పెద్దల చక్రపాణి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, జిల్లా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చంద్రంయాదవ్, నాయకులు పాల్గొన్నారు.



సూరేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం



వలిగొండలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 5 : భువనగిరి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం మండలంలోని సూరేపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు, ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కేశవపట్నం రమేశ్, బల్గూరి మధుసూదన్ రెడ్డి, జక్క రాఘువేందర్‌రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, రైతు బంధు సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్‌నాయక్, ఆంజనేయులు, సత్యనారాయణ, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు నాగారం, జంగారెడ్డి, నాతాళ్లగూడెంలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ పనుమటి మమతానరేందర్‌రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, మోటె నర్సింహ, పబ్బు వెంకటరమణ, కొండూరి వెంకటేశం, మల్లేశం పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని మగ్దుంపల్లిలో సర్పంచ్ పిష్క లక్ష్మి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గూడూరులో బీఆర్‌ఎస్ నాయకుడు తోర్పునూరి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎరుకల సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ శెట్టి నరేశ్‌యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీరాములు, గోపికృష్ణ గౌడ్ పాల్గొన్నారు.



బీబీనగర్ : మగ్దుంపల్లి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్‌ఎస్ నాయకులు

## భువనగిరి ఖిల్లాపై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయం

- ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి



సాయినగర్‌లో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 5 : ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని సాయినగర్‌లో పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముత్యాల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ గౌని శోభదాసుగౌడ్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లోకి వలసలు

వలిగొండ, నవంబర్ 5 : మండలంలోని వర్కట్‌పల్లికి చెందిన చింతకాయల కృష్ణయ్య, కొండ ఆంజనేయులు, బండి మహేష్ ఆధ్వర్యంలో 60 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు సమిష్టిగా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ మీసాల శేఖర్, గుండు స్వామి, మీసాల యాదయ్య, మధుసూదన్, నాగవల్లి నర్సింహ స్వామి, గంధమల్ల బాలయ్య, గంధమల్ల శ్రీను, గూడూరు రాంరెడ్డి, మీసాల గోపాల్, మీసాల స్వామి పాల్గొన్నారు.

## ఇందిరాల నుంచి..



భూదాన్‌పోచంపల్లి : ఇంద్రియాలలో బండి కృష్ణ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాలకు చెందిన 10మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు ఆదివారం బీఆర్‌ఎస్ నాయకుడు బండి కృష్ణ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మేకల భూపాల్ రెడ్డి, ధీరవత్ శ్రీను, ఇస్లావత్ వేణు, భర్మవత్ రాజు, అశపోగు నర్సింహ, అశపోగు నరేశ్, ధీరవత్ శ్రీకాంత్ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొగిలిపాక యాదగిరి, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పెద్దిరెడ్డి యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

- బహిరంగంగా ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 5 : ఎన్నికల నిబంధనలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కుతున్నది. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సొంత నిధులతో మృతుల కుటుంబాలకు బహిరంగంగానే ఆర్థిక సాయం అందజేస్తున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పార్టీలు, అభ్యర్థులు తాయిలాలు ఇవ్వకూడదు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అనుచరులు పలువురికి ఆర్థిక సాయం చేస్తున్నారు. ఆదివారం మండలంలోని బీఎన్ తిమ్మాపూర్‌లో జిన్న సరిత కుటుంబానికి బహిరంగంగా రూ.10వేల ఆర్థిక సాయం చేయడం చర్చనీయంశంగా మారింది. దీనిపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని పలు పార్టీల నాయకులు చెబుతున్నారు.

## బీఆర్‌ఎస్ సోషల్ మీడియా పట్టణాధ్యక్షుడిగా యశ్వంత్



యశ్వంత్

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 5 : బీఆర్‌ఎస్ సోషల్ మీడియా పట్టనాధ్యక్షుడిగా పోచంపల్లికి చెందిన వనం యశ్వంత్‌ను నియమిస్తున్నట్లు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయనకు గులాబీ కండువా కప్పి సన్మానించారు. సామాజిక మాధ్యమాల ద్వారా సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

## నేడు ఆలేరు మండలానికి ప్రభుత్వ విప్ సునీత

ఆలేరు రూరల్, నవంబర్ 5 : ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి మండలంలోని కందిగడ్డతండా, మందనపల్లి, టంగుటూరు, శారాజీపేట, కొల్లూరు, తూర్పుగూడెం, మంతపురి, గొలనుకొండలో సోమవారం నిర్వహించనున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.